వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 323
పేజీలు : 08 | వెల: రూ.5/-
బుధవారం
అక్టోబర్ 08, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




2లో..

## వారే ఓటుకు నోటు దొంగలు

- ఇప్పుడు ఓట్ చోరీపై మాట్లాడడం విడ్డూరంగా ఉంది
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్




# స్థానికానికి.. లైన్ క్లియర్




### నోటిఫికేషన్ పై స్టే ఇవ్వలేమన్న హైకోర్టు

### షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు

### 9 నుంచి మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ

### బీసీ రిజర్వేషన్లపై విచారణ వాయిదా

### రేపు మధ్యాహ్నం 2.15గంటలకు వాదనలు

స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్ అయింది. నోటిఫికేషన్ విడుదలపై ఎలాంటి స్టే ఇవ్వలేమంటూ హైకోర్టు తేల్చి చెప్పింది. దీంతో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించేందుకు అడుగులు పడుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బుధవారం నాలుగు గంటలకు పైగా వాదోపవాదనలు విన్న హై కోర్టు విచారణను అక్టోబర్ 9వ తేదీకి వాయిదా వేసింది. విచారణ వాయిదా పడిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ గురువారం విడుదల చేయనున్న స్థానిక సంస్థల నోటిఫికేషన్ పై స్టే ఇవ్వాలంటూ పిటిషనర్ తరపు న్యాయవాదులు కోరినప్పటికీ హైకోర్టు నిరాకరించింది. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సంబంధించి స్టే ఇవ్వలేమని, యథావిధిగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించవచ్చని హై కోర్టు స్పష్టం చేసింది. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయడంలో అధికారులు తలమునకలయ్యారు. బ్యాలెట్ బాక్సుల పరిశీలనతో పాటు ఓటింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన వసతులపై కలెక్టర్లు సమావేశాలు నిర్వహించి అధికారులను సమాయత్తం చేస్తున్నారు.

-వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు 2లో..



8లో..

## కలిసి పనిచేద్దాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
- ట్రాఫిక్ నియంత్రణపై పోలీస్, మున్సిపల్ శాఖల నిర్ణయం




2లో..

## ఓటు చోరీపై.. సంతకాల సేకరణ

- పాల్గొన్న రాష్ట్ర నాయకులు నవీన్ రాజ్, మీసాల ప్రకాష్
- తూర్పులోని 24 డివిజన్లలో నిర్వహణ



8లో..

## విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

- కలెక్టర్ సత్య శారద



## బయోగ్యాస్ ప్లాంట్ సందర్శన

నగర పరిధిలోని పలివేల్పుల కాకతీయ యూనివర్సిటీ ఫిల్టర్ బెడ్, పోతన రోడ్డుతో పాటు బల్దియా ప్రధాన కార్యాలయంలో గల బయోగ్యాస్ ప్లాంటును కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ బుధవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజారెడ్డి, ఈఈ మహేందర్, డీఈ శివానంద్, సానిటరీ సూపర్ వైజర్ నరేందర్, ఏఈ హరి కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ భాషా నాయక్ తదితరులు పాల్గొన్నారు. **-వరంగల్ వాయిస్, వరంగల్**



# స్థానికానికి.. లైన్ క్లియర్



- నోటిఫికేషన్ పై స్టే ఇవ్వలేమన్న హైకోర్టు
- షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు
- 9నుంచి మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ
- బీసీ రిజర్వేషన్లపై విచారణ వాయిదా
- రేపు మధ్యాహ్నం 2.15గంటలకు వాదనలు

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు లైన్ క్లియర్ అయింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోపై బుధవారం హై కోర్టులో వాడివేడి చర్చ జరింది. రిజర్వేషన్ల నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ వాయిదా పడుతుందంటూ జరిగిన ప్రచారానికి హైకోర్టు బ్రేక్ వేసింది. పిటిషనర్ తరుపు న్యాయవాధి నోటిఫికేషన్ విడుదల కాకుండా స్టే ఇవ్వాలంటూ కోరినప్పటికీ హైకోర్టు నిరాకరించింది. రిజర్వేషన్లతో నోటిఫికేషన్ కు ఎలాంటి సంబందంలేదని పేర్కొంది. ఎన్నికల కమిషన్ తొలుత ప్రకటించిన మాదిరిగానే అక్టోబర్ 9న స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ విడుదల చేసుకోవచ్చని పేర్కొంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశం హైకోర్టులో పెండ్డింగ్ లో ఉన్నందున నోటిఫికేషన్ ఇవ్వొద్దంటూ పిటీషన్ల తరపు లాయర్లు హైకోర్టును కోరారు. వారి వాదనను తోసిపుచ్చిన హైకోర్టు.. నోటిఫికేషన్ తో సంబంధం లేదని, దానిపై ఎలాంటి స్టే ఇవ్వలేమంటూ హైకోర్టు స్పష్టం చేసింది.

### రిజర్వేషన్లపై ఉత్కంఠ..

బీసీ రిజర్వేషన్ పై ఉత్కంఠ కొనసాగుతోంది. బీసీ రిజర్వేషన్ బిల్లుపై హైకోర్టులో నాలుగు గంటలకు పైగా వాడివేడిగా వాదోపవాదనలు జరిగాయి. వారి వాదనలను విన్న హైకోర్టు తీర్పును గురువారానికి వాయిదా వేసింది. మధ్యాహ్నం 2.15గంటలకు విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది. బీసీ రిజర్వేషన్లపై మొత్తం 28 ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలుకాగా, అన్ని పిటిషన్లను కలిపి హైకోర్టు.. బుధవారం మధ్యాహ్నం లంచ్ బ్రేక్ తర్వాత విచారణ చేపట్టింది. ప్రభుత్వం తరపున అభిషేక్ సింఘ్వీ తన వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు పలు ప్రశ్నలు వేసింది. గవర్నర్ దగ్గర బిల్లు ఎప్పటినుంచి పెండింగ్‌లో ఉంది? ట్రిపుల్ టెస్టు విధానం అమలు చేశారా? బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఎలా నిర్వహించారు? కమిషన్ రిపోర్ట్ పబ్లికేషన్ చేశారా? ప్రజల అభ్యంతరాలను స్వీకరించారా.. అంటూ హైకోర్టు ప్రశ్నించింది. షెడ్యూల్ నోటిఫై అయిందా అని ఏజీని ప్రశ్నించింది. వాదనలు ఇంకా వినిపించాల్సి ఉన్నందున విచారణ రేపటికి వాయిదా వేయాలని ఏజీ కోరింది.

### షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్..

స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ ప్రకారం గురువారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఉదయం 10.30 గంటలకు ఎస్ఈసీ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికలను నిర్వహించనున్నారు. అక్టోబర్ 9 నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలివిడత నామినేషన్ల పక్రియ ప్రారంభం కానుంది. అక్టోబర్ 23 తొలివిడత పోలింగ్, నవంబర్ 11న ఓట్ల లెక్కింపు ప్రక్రియను చేపట్టనున్నారు. అయితే నామినేషన్ల పర్వానికి రాజకీయ పార్టీలు సన్నంద్ధంగా ఉన్నాయి. నోటిఫికేషన్ విడుదల కాగానే నామినేషన్లు వేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు డీసీసీలను టీపీసీసీ అలర్ట్ చేసింది.

## వారే ఓటుకు నోటు దొంగలు

- ఇప్పుడు ఓట్ చోరీపై మాట్లాడడం విడ్డూరంగా ఉంది
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో స్వయంగా కాంగ్రెస్ సీఎం ఓటుకు నోటు ఇచ్చి అడ్డంగా దొరికిన దొంగ.. జైలు జీవితం గడిపిన వ్యక్తి.. ఇవన్నీ మరిచి ఇప్పుడు ఓట్ చోరీపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అసత్యపు ఆరోపణలతో పబ్బం గడుపుకోవాలని చూస్తోందని మండిపడ్డారు. మీ మాటలు మీ ఆరోపణలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ సమాజం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి కింది నుంచి పై వరకు సఖ్యత లేదు.. సమైక్యత లేదు.. సంస్కారం లేదన్నారు. ఓట్ చోరీ అంటూ గొంతు చించుకునే రాహుల్ గాంధీ కోర్టులు, ఎలక్షన్ కమిషన్ ఆధారాలు అడిగితే మత్రం పారిపోతున్నాడని విమర్శించారు. పాలనను, ప్రజలను గాలికి వదిలేసి అడ్రస్ లేకుండా తిరుగుతున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలు నీతులు చెప్పడం సిగ్గుచేటన్నారు. ప్రజలు భారీ వర్షాలతో అతలాకుతులమై, అన్నదాతలు ఆవేదనలో పట్టణ ప్రజలు బురదతో నరకయాతన పడుతున్న స్థానిక మంత్రి కొండ సురేఖ కనీసం ప్రజలను పరామర్శించిన దిక్కులేదని ఆరోపించారు. ఓటు చోరీపై సంతకాల సేకరణ పేరుతో ప్రజల మధ్యకు వస్తున్న కాంగ్రెస్ నేతలు ఓటుకు నోటు కేసు దొంగ గురించి కూడా చెప్పాలని సూచించారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ఎన్నికలే పరమావధి.. ఎన్నికల్లో ఓట్ల ద్వారా గెలిచి ప్రజాపాలన చేయాలి తప్ప అసత్య ప్రచారాలు, అబద్ధపు ఆరోపణలతో పబ్బం గడపాలని రాజకీయ పార్టీలు చూడడం సిగ్గుచేటని, కాంగ్రెస్ పార్టీ ఓటు చోరీ పేరుతో అక్కడ రాహుల్ గాంధీ ఇక్కడ రేవంత్ రెడ్డి చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలు తీవ్రంగా ఖండించాలని రవి కుమార్ పిలుపునిచ్చారు. ఇప్పటికైనా అసత్యపు, విష ప్రచారాలు మానుకొని ప్రజల విశ్వాసాన్ని చూరగొనేలా పనులు చేయాలని, అసత్యపు హామీలతో రాజకీయ పబ్బం గడపాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని, ఇప్పటికైనా ఇలాంటి విధానాలు కాంగ్రెస్ పార్టీ మానుకొని ప్రజలకు సేవ చేయాలని వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవికుమార్ పిలుపునిచ్చారు.

### సంతకాల సేకరణ హాస్యాస్పదం..



నగరంలోని 27వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం హాస్యాస్పదంగా ఉందని బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్ ఆరోపించారు. ఓటు చోరీ జరగలేదని సాక్షాత్తు బీహార్ ప్రజలే చెప్పారన్నారు. బీజేపీ గుర్తుపై గెలిచిన 27 వ డివిజన్ కార్పొరేటర్ ఓటు చోరీ ఎక్కడ జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, స్థానిక సమస్యలపై ప్రజలు నిలదీస్తుంటే సమాధానం చెప్పలేక బీజేపీపై అసభ్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మరొకసారి 27 వ డివిజన్ పై కాషాయం జెండా ఎగరేస్తామన్నారు.

# ఓటు చోరీపై.. సంతకాల సేకరణ

- పాల్గొన్న రాష్ట్ర నాయకులు నవీన్ రాజ్, మీసాల ప్రకాష్
- తూర్పులోని 24 డివిజన్లలో నిర్వహణ

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు కొండా దంపతుల ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజు ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 24 డివిజన్లలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా 27వ డివిజన్ కూరగాయల మార్కెట్ బొడ్రాయి సమీపంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాశ్ ఆధ్వర్యంలో ఓట్ చోరీ సంతకాల సేకరణ కార్యక్రమాని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజు మాట్లాడుతూ కొండా దంపతుల నాయకత్వంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 24 డివిజన్లలో ఓట్ చోరీపై సంతకాల సేకరణ నిర్వహించినట్లు వెల్లడించారు. డివిజన్ల వారీగా రెండు రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సంతకాల చేసిన ఫారాలను రాష్ట్ర మంత్రి కొండ సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు నాయకత్వంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అందజేయనున్నట్లు ప్రకటించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించినట్లు వెల్లడించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కన్వీనర్ భాషాపాక సదానందం, వరంగల్ తూర్పు యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్రం కమల్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు గూడ రమ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సందేల లాజర్, జన్ను జీవన్, మంద శ్రీనివాస్, పొలేపాక విశాల్ బాబు, కొమ్ము అమర్, పోలేపక యాకూబ్, ఎర్రం మణిదీప్, గూడ నవీన్, కంచర్ల వేణు, బొబ్బిలి అక్షయ్, దౌడు నాగరాజు, ఎర్రం అభిషేక్, సర్దార్ జస్వీర్ సింగ్, బజరంగ్ సింగ్, పూలెపాక పార్థు, మార్క్ రవి, సలీం తదితరులు పాల్గొన్నారు.





### 23వ డివిజన్ లో..

కొండా సురేఖ – మురళీధర్ రావు ఆదేశాల మేరకు బుధవారం 23 వ డివిజన్ కొత్తవాడలో డివిజన్ ప్రెసిడెంట్ దామెర రాజ్ కమల్ ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికి సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ చోర్ చేసి బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. అదే విధంగా అనేక రాష్ట్రాలలో ఎలక్షన్ కమీషన్ ను అడ్డుపెట్టుకుని ఏ విధంగా దొంగ ఓట్లను వేసుకున్నారో ఆధారాలతో సహా రాహుల్ గాంధీ నిరూపించి నరేంద్ర మోడీ మోసాన్ని దేశ ప్రజలకు తెలిసేలా చేశారన్నారు. అందులో భాగంగానే వరంగల్ తూర్పులోని కొత్తవాడలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గొండా శ్రీనివాస్, కొక్కుల సతీష్, యెలుగం సత్యనారాయణ, కలకోటి భాస్కరాచారి, బొల్లు సతీష్, ఎస్కే హైదర్, మామిడాల నరేష్, ఈగ శ్రీధర్, ఎండి అదాం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సమాచార హక్కు చట్టం వారోత్సవాలు




**వరంగల్ వాయిస్, జనగామ :** ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచే లక్ష్యంతో రూపొందించబడిన సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ), 2005 పై జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అక్టోబర్ 5 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగంగా బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి అధికారులందరికీ కలెక్టర్ అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం పౌరులకు సాధికారత కల్పించిందని, అధికారులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునే హక్కును ఇచ్చిందని తెలిపారు. అధికారులు ఈ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉంటేనే, దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో అందించగలరని స్పష్టం చేశారు. ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారంలో ఇప్పటివరకు అన్ని శాఖల అధికారులు బాగా పనిచేయడం వల్ల జిల్లా ముందంజలో ఉందని కలెక్టర్ అభినందించారు. ప్రస్తుతం ఏ ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్‌లో లేదని తెలిపారు. మున్ముందు కూడా ఇదే విధంగా ఆర్టీఐ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోని పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు చట్టంలోని ప్రతి అంశంపై అవగాహన కలిగి ఉండటం వల్ల ప్రతి దరఖాస్తుకు సమాధానం ఇవ్వడం సులభమవుతుందని కలెక్టర్ అన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందికి కూడా చట్టంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్న లోమ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ & ఆర్టీఐ జిల్లా నోడల్ అధికారి సుహాసిని, ఆర్డీవో గోపీ రామ్, జడ్పీ సీఈవో మాధురి షా, కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు, వారి సిబ్బంది పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

## ప్రిన్సిపాల్ ఏ. భూజేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న ప్రారంభమైన 'స్వచ్ఛత ఈ సేవ' వారోత్సవాలు అక్టోబర్ 8న ముగిసిన సందర్భంగా, ఏవీవీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం, శ్రమదానం నిర్వహించారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని, కళాశాల చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ. భూజేందర్ రెడ్డి మాట్లాడుతూ "మన చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉన్నప్పుడే మనకు ఆరోగ్యవంతమైన జీవితం లభిస్తుంది. కావున ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై దృష్టి సారించాలి," అని కోరారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, "మన ఇల్లు మాత్రమే శుభ్రంగా ఉండి, చుట్టుపక్కల పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే అది అనారోగ్యాలకు దారితీస్తుంది." కాబట్టి, ప్రతి ఒక్కరూ తాము శుభ్రంగా ఉంటూ, చుట్టుప్రక్కల ప్రాంతాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు ప్రజలకు ఈ విషయంలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ గోపి, సీనియర్ వలంటీర్లు దేవిశ్రీప్రసాద్, సాత్విక్, నవ్య, ఉదయశ్రీ, మిన్ను, సాయి హర్షిత్, భారత్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జలాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లాలో భూగర్భ జలాలను పెంపొందించడానికి వివిధ శాఖల ద్వారా అనేక కార్యక్రమాలు నిర్వహించామని, దీని ఫలితంగా భూగర్భ నీటిమట్టంలో గణనీయమైన మార్పు వచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన భూగర్భ జల అంచనా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా భూగర్భ జలాధికారి సీహెచ్ నర్సింహులు జిల్లాలోని భూగర్భ వనరుల వివరాలను అధికారులకు వివరించారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ, వివిధ శాఖల అధికారుల భాగస్వామ్యంతో జిల్లాలో భూగర్భ జల వనరులను సంరక్షించడంతో పాటు, వాటిని పెంపొందించడానికి ఇంకుడు గుంతలు, సోక్ పిట్స్ వంటి చర్యలను పెద్ద ఎత్తున చేపట్టామని పేర్కొన్నారు. భూగర్భ జల వనరుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాటిని మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా, భూగర్భ జల ఉపసంహరణ నిబంధనలు–2023ను సంబంధిత శాఖల అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ, డీఏఓ, డీసీఓ, జిల్లా ఉద్యనవన శాఖ అధికారి పాల్గొన్నారు.

# ఘనంగా పాలకవర్గం ప్రమాణ స్వీకారం




**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** శ్రీ దుర్గా సేవా సంఘం 1971 సెప్టెంబర్ 4న స్థాపితమై 54 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిరంగి రాజారాం తోట ప్రాంతంలో సంఘం నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. దినదినాభివృద్ధి చెందుతూ, సంఘ సభ్యులకు నిరంతరం సేవలు అందిస్తున్న శ్రీ దుర్గా సేవా సంఘం ప్రాంగణంలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అధ్యక్షుడిగా పోరండ్ల ఓం ప్రకాష్, ఉపాధ్యక్షులు చిలువేరు రవిచందర్, ప్రధాన కార్యదర్శి దోమల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శులు కోదాటి రామ్మోహన్, చిలువేరు రాజేందర్, కోశాధికారిగా బండారి పూర్ణచందర్, ముఖ్య సలహాదారులు, కార్యవర్గ సభ్యులు, ముఖ్య సలహాదారులుగా కుసుమ వెంకటస్వామి, పరదేశి రాజేష్, బొమ్మల అంబేద్కర్, బొల్లం రాజు, నీలం కిరణ్, గిరబోయిన రాజా యాదవ్ లతో పాటు నూతన కార్యవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. సంఘం స్థాపించిన నాటి ఆశయాలకు అనుగుణంగా నూతన పాలకవర్గం పనిచేయాలని సభ్యులు కోరారు.

# పోస్టల్ సేవలపై విద్యార్థులకు అవగాహన



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** ఫిలాటెలి డే (తపాలా స్టాంపుల దినోత్సవం) సందర్భంగా హనుమకొండలోని షైన్ ఉన్నత పాఠశాల ఎలైట్ క్యాంపస్, రాంనగర్ విద్యార్థులు స్థానిక తపాలా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అక్కడ ప్రదర్శించిన పోస్టల్ స్టాంపులను ఆసక్తిగా తిలకించి, తపాలా కార్యాలయం అందిస్తున్న వివిధ సేవల గురించి తెలుసుకున్నారు. పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో ఏఎస్‌పీ (అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్) మూల రమాదేవి, పోస్ట్ మాస్టర్ పవన్ కుమార్, ఇతర పోస్టల్ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్, డైరెక్టర్లు కవిత, రమ, ప్రిన్సిపాల్ ప్రగతి రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం కూడా హాజరయ్యారు. తపాలా కార్యాలయం కార్యకలాపాలు, స్టాంపుల ప్రాముఖ్యతపై విద్యార్థులకు చక్కని అవగాహన లభించింది.

# విగ్రహాల ప్రతిష్టాపనకు దాతల చేయూత



**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయుల కాలం నాటి ప్రఖ్యాతిగాంచిన శ్రీ పట్టాభి సీతా రామ చంద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి దాతలు తమ వంతు సహాయాన్ని అందించారు. రాబోయే కార్తీక మాసంలో ఆలయంలో జరగనున్న గణపతి, శివలింగ, నవగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం కోసం పరకాల వాస్తవ్యులైన పోరండ్ల మంజులత – రఘుపతి దంపతులు రూ. 5,016 నగదు విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ గారికి దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి, దాతలకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్, భటిక స్వామి, బూర రాజగోపాల్ గౌడ్, మాదాసు మొగిలి గౌడ్, మాదాసు అర్జున గౌడు, ఉయ్యాల భిక్షపతి గౌడ్, దయ్యాల భద్రయ్య, పాండవుల భద్రయ్య, మోటపోతుల రాజన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'పలక-బలపాల' పంపిణీ



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని, వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి ఛారిటీస్ ఆధ్వర్యంలో రైల్వే గేట్ ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పలకలు, బలపాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే పిల్లలలోని సృజనాత్మకతను గుర్తించి, వారికి సరైన మార్గంలో విద్యను అందించడంలో ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. సరైన మార్గదర్శకత్వం ద్వారా భావితరాలలో ఈ పిల్లలు డాక్టర్‌లు, లాయర్‌లు, ఇంజనీర్‌లు, శాస్త్రవేత్తలు, కలెక్టర్‌లు లేదా మంత్రులుగా ఎదిగి ప్రపంచానికి ఆదర్శంగా నిలవడానికి అవకాశం ఉందని తెలిపారు. పిల్లలపై టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి, వారిని సక్రమ మార్గంలో ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులే ముఖ్య సూత్రధారులని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ తో పాటు హెల్పర్ మల్యాల జ్యోతి, పిల్లల తల్లులైన దారం భాగ్యలక్ష్మి, కల్లూరు అనిత, గరిమెళ్ల గాయత్రి, ఉలమాటి శిరీష, రాథోడ్ సోనియా, పిల్లలు పాల్గొన్నారు.

# 'ఆటో కార్మికుల పొట్ట కొట్టిన కాంగ్రెస్'

◆ ఆటో కార్మికులకు అండగా ఉంటాం

◆ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసి, ఫ్రీ బస్సుల కారణంగా ఆటో కార్మికుల పొట్ట కొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. బుధవారం హనుమకొండలోని కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 'కాంగ్రెస్ బాకీ కార్డులను' దాస్యం వినయ్ భాస్కర్ ఆటో డ్రైవర్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ నాయకులను ఎక్కడపడితే అక్కడ నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో 'గ్యారెంటీ కార్డు', 'ఆరు గ్యారెంటీలు' అంటూ 420 హామీలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఆటో కార్మికులకు నెలకు రూ. 1000, వితంతువులకు రూ. 2500, వికలాంగులకు రూ. 6000, విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని మభ్యపెట్టిన ప్రభుత్వం 22 నెలలు అయినా ఒక్క హామీని అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల బతుకులను చిందరవందర చేసిందని, దీనికి బాధ్యత వహించాలని, ఆత్మహత్యలకు పాల్పడిన కార్మికుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ గారు 14 ఏళ్లు కష్టపడి తెలంగాణను సాధించి, పదేళ్లపాటు సంక్షేమం, అభివృద్ధితో కూడిన పాలన అందించారని, దేశం మొత్తం తెలంగాణ వైపు చూసిందని ఆయన గుర్తు చేశారు. రాజ్యాంగం ప్రకారం విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఊహించని అభివృద్ధి సాధించామని తెలిపారు. హామీలు అమలు చేయాలని అడిగితే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతూ చిత్రహింసలకు గురిచేస్తున్నారని దాస్యం వినయ్ భాస్కర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులకు కేసులు కొత్త కాదని, తాము కేసులకు భయపడబోమని స్పష్టం చేశారు. పాలన అంతా రివర్స్ గేర్ లో జరుగుతోందని, బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతి ఆటో కార్మికుడిని కాపాడుకుంటారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల యూనియన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆహార పరిశుభ్రత ఉల్లంఘిస్తే కఠిన చర్యలు




**వరంగల్ వాయిస్, జనగామ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆహార భద్రత విభాగం అధికారులు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జనగామ పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి ఉన్న వివిధ హోటళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఆహార పరిశుభ్రత నిబంధనలు ఉల్లంఘించిన వారికి అధికారులు జరిమానాలు విధించారు. ఆహార పరిశుభ్రతను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోటళ్ల యజమానులను ఫుడ్ సేఫ్టీ అధికారి వినీల్ కుమార్ హెచ్చరించారు. హోటళ్లను తప్పనిసరిగా శుభ్రంగా ఉంచుకోవాలని, నిర్వహణ సిబ్బందికి క్యాప్స్, డ్రెస్ కోడ్ ఉండాలని, అలాగే హ్యాండ్ గ్లౌజులు వాడాలని ఆయన సూచించారు. ఈ తనిఖీల్లో భాగంగా 8 ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను పరిశీలించి, రూ. 13 వేల జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆహార భద్రత అధికారి వినీల్ కుమార్ తో పాటు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పులి శేఖర్, సానిటరీ జవాన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల చోరీపై సంతకాల సేకరణ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఓట్ల చోరీకి పాల్పడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థను అణచివేయాలని చూస్తోందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి విమర్శించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు మండలంలోని కాట్రపల్లి, నూర్జాన్‌పల్లి, సాధనపల్లి, రాజుపల్లి గ్రామాల్లో సోమవారం 'బీజేపీ ఓటు చోరీ ఆపాలి' అనే నినాదంతో కాంగ్రెస్ నాయకులు ప్రజల నుండి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో పోరాటం చేస్తున్నారని అన్నారు. బూత్ స్థాయి కార్యకర్తల నుంచి డివిజన్ స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, ప్రజాక్షేత్రంలో బీజేపీ బాగోతాన్ని బయటపెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి, గ్రామాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాసని చంద్ర ప్రకాష్, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చక్రపాణి, మారపెల్లి రవీందర్, వైనాల కుమారస్వామి, చిందం రవి, అబ్బు ప్రకాశ్ రెడ్డి, రఘుపతి రెడ్డి, కొమ్ముల భాస్కర్, కొమ్ముల సదానందం, జగన్, సతీష్, తిరుపతిరావు, రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్‌లో 30 మందికి జరిమానా

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల్లో నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కె.లక్ష్మీనారాయణ జరిమానాలు విధించారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులకు సంబంధించి పట్టుబడిన 30 మంది వాహనదారులకు కలిపి మొత్తం రూ. 30,800 జరిమానా విధించారు. అలాగే, లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడిన 4 గురు వాహనదారులకు రూ. 2,300 జరిమానా విధించారు. ఈ వివరాలను వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కె.సుజాత తెలిపారు. సురక్షిత ప్రయాణం కోసం వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆమె సూచించారు.


## సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి హేయనీయం



**వరంగల్ వాయిస్, గణపురం :** సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బీ.ఆర్. గవాయిపై న్యాయస్థానంలోనే జరిగిన దాడిని ఖండిస్తూ, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గణపురం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ దేశ న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్య విలువలపై అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తిపై దాడి చేసి భయపెట్టే నీచమైన ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనను దేశ చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించిన నాయకులు, ఇది భారత న్యాయ వ్యవస్థ మరియు రాజ్యాంగంపై జరిగిన దాడిగా ఖండించారు. దాడికి పాల్పడిన న్యాయవాదిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య, మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి శంకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆరుముళ్ల ఎల్లస్వామి, మాజీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య, ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు దూడపాక శ్రీనివాస్, తిక్క రవి, ఇంజపెల్లి రవికుమార్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు దూడపాక పున్నం, మూల రఘు, పెండేలా తిరుపతి, సామర్ల సంపత్, ఆలూరు వీరస్వామి, చిట్యాల భద్రయ్య, ఎన్నేళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టం జరగకుండా చేస్తాం

### ఎమ్మెల్యే నాగరాజు హామీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్ (ఐఆర్ఆర్) పరిధిలోని పట్టా, అసైన్డ్ భూముల అభివృద్ధి కోసం ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో భూములను సేకరించడానికి సంబంధించిన చర్చా కార్యక్రమం బుధవారం కుడా కార్యాలయంలో జరిగింది. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, కుడా వైస్ చైర్మన్ ఛాహత్ బాజ్‌పాయ్, పీఓ అజిత్ రెడ్డితో పాటు ఆరేపల్లి గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రొజెక్టర్ సాయంతో ఐఆర్ఆర్ వచ్చే ప్రాంతాలను రైతులకు చూపించారు. ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో జరిగే అభివృద్ధి, దాని ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాలను సవివరంగా వివరించారు. రైతుల్లో నెలకొన్న అనుమానాలను, భయాలను తొలగించే విధంగా పూర్తి అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ "రైతుల నుంచి సేకరించే భూములను న్యాయమైన విధానంలో అభివృద్ధి చేస్తాం. ప్రతి రైతుకు నష్టం కాకుండా లాభం చేకూరేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం," అని హామీ ఇచ్చారు. అధికారుల వివరణపై రైతులు సానుకూలంగా స్పందించారు. అయితే, తమ నిర్ణయం తీసుకునేందుకు కొంత సమయం కావాలని అధికారులను కోరారు.

## 'పేద విద్యార్థుల అన్నం కాజేశాడు'



◆ పరకాలలో అందె రవిపై చర్యలకు డిమాండ్

**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతిగృహానికి కేటాయించిన 12 క్వింటాళ్ల సివిల్ సప్లై బియ్యాన్ని అక్రమంగా విక్రయిస్తూ పట్టుబడిన బీసీ హెచ్‌డబ్ల్యూఓ అందె రవిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో ఫిర్యాదు అందింది. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ఈ విషయమై ఫిర్యాదు చేశారు. గత నెల 18న పరకాల హాస్టల్‌కు చెందిన 24 బస్తాల సన్నబియ్యాన్ని (12 క్వింటాళ్లు) అందె రవి ప్రైవేటు వ్యక్తికి అమ్ముతూ ఆటోలో పట్టుబడ్డారు. ఈ ఘటన హనుమకొండ కలెక్టర్ సమీపంలోని ఎస్టీ హాస్టల్‌ను తనిఖీ చేసిన 50 నిమిషాల వ్యవధిలోనే జరగడం గమనార్హం. స్థానిక తహసీల్దార్, ఆర్ఐ, పోలీసుల సమక్షంలోనే బియ్యం అమ్ముకున్నట్లు ఆటో డ్రైవర్ ఒప్పుకున్నారు. బియ్యాన్ని స్థానిక డీలర్ షాపులో ఉంచి, ఆటోను పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ ఘటన జరిగిన నాలుగు రోజుల తర్వాత హనుమకొండ కలెక్టర్‌కు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, అలాగే కమిషనర్ బీసీ సంక్షేమ శాఖ వారికి ఆధారాలతో ఫిర్యాదు చేసినా, ఇప్పటివరకు అందె రవిపై ఎలాంటి శాఖాపరమైన చర్యలు తీసుకోలేదని ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది అధికారులు అతన్ని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. పేద పిల్లల బియ్యం అమ్ముకుంటూ అక్రమాలకు పాల్పడిన వార్డెన్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, కేసు విచారణలో జాప్యం చేస్తున్న విజిలెన్స్, పోలీస్, రెవెన్యూ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్, తక్షణమే ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చి, పూర్తిస్థాయి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు.

# గంజాయి అక్రమ రవాణా



◆ ఇద్దరు నిందితుల అరెస్ట్

**వరంగల్ వాయిస్, క్రైం :** భారీగా గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను కాకతీయ యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ. 20 లక్షల 50 వేల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు వివరాలను బుధవారం కేయూసీ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమకొండ ఏసీపీ పి. నర్సింహారావు వెల్లడించారు. పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు కాకతీయ యూనివర్సిటీ పోలీసులు గంజాయిని ట్రాన్స్‌పోర్ట్ చేస్తున్న ఇద్దరు నిందితులను పట్టుకున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితులు రాను హోస్సైన్ (33, పశ్చిమ బెంగాల్), నూర్ మహమ్మద్ మియా (32, పశ్చిమ బెంగాల్) లను విచారించగా నిందితుడు రాను హోస్సైన్ నాలుగు నెలల క్రితం తన సొంత గ్రామంలో గంజాయి సప్లయ్ చేసే కృష్ణ చంద్ర బర్మన్ వద్ద గంజాయి కొనుగోలు చేసి, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూలీల అడ్డా వద్ద అమ్మగా అధిక లాభం వచ్చింది. దీంతో తన చిన్ననాటి స్నేహితుడు నూర్ మహమ్మద్ మియాకు ఈ విషయాన్ని చెప్పి, ఇద్దరూ కలిసి గంజాయి అమ్మి అధిక డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. గత నెలలో వీరిద్దరూ చెరో లక్ష రూపాయలు సమకూర్చుకొని, కృష్ణ చంద్ర బర్మన్ వద్ద రూ. 2 లక్షలతో మొత్తం 41 కిలోల గంజాయిని కొనుగోలు చేశారు. లగేజ్ బ్యాగుల్లో ఎవరికీ అనుమానం రాకుండా ప్యాక్ చేసుకొని, ఈ నెల 4న కోచ్ బెహార్ రైల్వే స్టేషన్‌లో సికింద్రాబాద్‌కు వెళ్లే రైలు ఎక్కారు. పోలీసులను చూసి భయపడిన నిందితులు ఈ నెల 6న మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో దిగి, అక్కడి నుంచి బస్సులో హనుమకొండ బస్ స్టేషన్‌కు చేరుకున్నారు. నిన్నటి రోజున హైవేపై లొకేషన్ చూసుకొని ముచ్చర్ల క్రాస్ వద్ద దిగి, సికింద్రాబాద్‌కు వెళ్లేందుకు లారీలను ఆపే ప్రయత్నం చేస్తుండగా సమాచారం మేరకు పోలీసులు వారిని పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు వారి వద్ద నుండి మొత్తం 41 కిలోల గంజాయిని సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. అలాగే మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెడతామని ఈ సందర్భంగా ఏసీపీ నర్సింహారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ పి. నర్సింహారావు కేయూసీ ఇన్‌స్పెక్టర్ ఎస్. రవికుమార్, ఎస్సై ఎ. కళ్యాణ్ కుమార్, పెట్రోలింగ్ పోలీసులను అభినందించారు.

# తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 60, 61, 58 డివిజన్ల పరిధిలో 'పోషణ్ మహా' కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరివాడ ప్రాంతంలో గర్భిణులకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రాశన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి, సీడీపీఓ సి.విశ్వజ, సూపర్‌వైజర్‌లు రామ, ప్రీతి హాజరయ్యారు. డీడబ్ల్యూఓ జయంతి మాట్లాడుతూ షెడ్యూల్డ్ శానిటేషన్, తల్లి పాల ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లల ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమాన్ని అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, మంజుల, శ్రీలత, మాధవి, సునీత, మౌనిక, ఇందిర, ఆయా మంజుల, ఆశ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# విద్యుదాఘాతంతో గేదె మృతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యుదాఘాతంతో ఒక పాడి గేదె మృతి చెందిన విషాద ఘటన మంగళవారం రాత్రి హనుమకొండ మండలం వడ్డేపల్లిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... వడ్డేపల్లికి చెందిన రైతు రాసమల్ల నవీన్ గేదెలను పెంచుతూ, పాల ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. మంగళవారం మేత కోసం బయటికి వెళ్లిన గేదెల్లో ఒకటి వడ్డేపల్లి దళిత స్మశాన వాటిక వైపు వెళ్లింది. స్మశాన వాటికలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్‌కు అమర్చిన విద్యుత్ వైర్లు పేలిపోయి ఉండటంతో, మేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు గేదె ఆ తీగలను తాకింది. దీంతో విద్యుత్ ప్రసరించి గేదె అక్కడికక్కడే మృతి చెందింది. తమకు జీవనాధారమైన గేదె మృతి చెందడంతో ఉపాధి కోల్పోయామని రైతు రాసమల్ల నవీన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మృతి చెందిన గేదె విలువ సుమారు రూ. 90 వేల వరకు ఉంటుందని, కన్నీరుమున్నీరుగా విలపించారు. తమ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించాలని ఆయన జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా, వడ్డేపల్లి పశువైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మృతి చెందిన గేదెకు పోస్టుమార్టం నిర్వహించారు.

# మాజీ కౌన్సిలర్ మారం లక్ష్మీనారాయణ కన్నుమూత



**వరంగల్ వాయిస్, జనగామ :** పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మారం లక్ష్మీనారాయణ (94) బుధవారం ఉదయం తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున 5:30 గంటలకు మృతి చెందారు. దివంగత లక్ష్మీనారాయణ జనగామ పురపాలక సంఘం ఏర్పడిన తర్వాత రెండవ కౌన్సిల్‌లో సభ్యునిగా ఎన్నికయ్యారు. లక్ష్మీనారాయణకి ముగ్గురు సోదరులు (డాక్టర్ మారం లక్ష్మయ్య, మారం విజయకుమార్, మారం ఉపేందర్), నలుగురు కుమారులు (నరసింహమ్, శ్రీనివాసు, ప్రవీణు, రవి) ఒక కూతురు ఉన్నారు. ఆయన మృతి పట్ల పుర ప్రముఖులు, లయన్స్, ఆర్యవైశ్య నాయకులు సంతాపం తెలిపారు. మృతుడి కుటుంబానికి సన్నిహితులైన 320హెచ్ జిల్లా మాజీ గవర్నర్ పబ్బా రవీంద్రనాథ్ గుప్తా హైదరాబాద్ నుంచి వచ్చి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ గుప్తా తమ సహచరులతో కలసి లక్ష్మీనారాయణ పార్థివదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. సంతాపం తెలిపిన వారిలో లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్లు డా. డి.లవకుమార్ రెడ్డి, కన్న పరశురాములు, మాజీ కౌన్సిలర్‌లు మహంకాళి హరిశ్చంద్ర గుప్త, ధర్మపురి శ్రీనివాస్, పోకల లింగయ్య, ఎర్రమల్ల సుధాకర్ తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఆర్డీఎఫ్ విద్యార్థినిలు



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని ఆర్డీఎఫ్ వనిత అచ్చుత పాయ్ జూనియర్ కళాశాల విద్యార్థినులు తమ క్రీడా ప్రతిభను చాటుకున్నారు. నలుగురు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. మంగళవారం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎస్ జీఎఫ్ అండర్–19 బాలికల కబడ్డీ పోటీల్లో సుమారు 350 మంది క్రీడాకారులు పాల్గొనగా, ఆర్డీఎఫ్ కళాశాల విద్యార్థినులు మెరుగైన ప్రదర్శన కనబరిచారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినుల వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు. ఎం.స్వాతి–ఎం.ఎల్.టి, ప్రథమ సంవత్సరం, ఎం.అంజలి – ఎం.ఎల్.టి, ద్వితీయ సంవత్సరం, ఏ.అంకిత–ఎం.ఎల్.టి, ద్వితీయ సంవత్సరం, ఎస్. రాజేశ్వరి–ఎంపీసీ, ద్వితీయ సంవత్సరం ఎంపికైనట్లు పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది ఎంపికైన విద్యార్థినులను, శిక్షణ ఇచ్చిన పీడీ కోకిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ హెడ్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు జయశంకర్, శ్రీధర్, మహేశ్వర్, సైదులు, సంతోష్, దంజ్య, గుంషావలి, శ్రీలత, ధనలక్ష్మి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడి ఆక్షేపణీయం



**వరంగల్ వాయిస్, దామెర :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీ.ఆర్. గవాయిపై జరిగిన దాడి కేవలం వ్యక్తిపై దాడి కాదని, అది యావత్ భారత రాజ్యాంగం మీద జరిగిన దాడి అని దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల కరుణాకర్ తీవ్రంగా ఖండించారు. బుధవారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో కార్యకర్తలతో కొమ్ముల కరుణాకర్ మాట్లాడుతూ దాడికి పాల్పడిన 'మనువాద ముసుగులో ఉన్న ఉగ్రవాది లాయర్ రాకేష్ కిషోర్'పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి, చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని అవహేళన చేసే ఘటనలు రాష్ట్రం నుంచి కేంద్రం వరకు జరుగుతున్నాయని కొమ్ముల కరుణాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అట్లూరి లక్ష్మణ్ ను అవహేళన చేసిన ఘటన కూడా రాజ్యాంగంపై దాడి చేసినట్లే పరిగణించాలని ఆయన పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఘటనలపై తక్షణం స్పందించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డీబీఎఫ్ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో కిరణ్, నర్సయ్య, సాంబయ్య, చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అప్రమత్తంగా ఉండాలి

◆ షీ టీమ్ అవగాహన సదస్సు




**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** మహిళలపై పెరుగుతున్న నేరాలు, అఘాయిత్యాల నేపథ్యంలో, నేరాల అదుపులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని షీ టీమ్ వరంగల్ విజ్ఞప్తి చేసింది. హనుమకొండలోని గవర్నమెంట్ హైస్కూల్, న్యూ శ్యాంపేట్ జాగీర్ లో షీ టీమ్ వరంగల్ సీఐ కే.సుజాత ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు టీ–సేఫ్ యాప్ ప్రాముఖ్యత, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో దాదాపు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వరంగల్ షీ టీమ్ కానిస్టేబుల్ కే.వంశీ కృష్ణ మాట్లాడుతూ మహిళలపై జరిగే అత్యాచారాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, స్నాప్‌చాట్, టెలిగ్రామ్ లలో అపరిచితులతో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకునేటప్పుడు అమ్మాయిలు అత్యంత జాగ్రత్త వహించాలని వంశీ కృష్ణ సూచించారు. ఒంటరిగా ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు టీ–సేఫ్ యాప్‌ను ఉపయోగించుకోవాలని, ఈ యాప్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఉద్యోగాలు చేసే మహిళలు పనిచేసే ప్రదేశాలలో అసభ్యంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని సూచించారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా లేదా అసభ్యంగా ప్రవర్తిస్తే ధైర్యంగా వెంటనే షీ టీమ్ వరంగల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫిర్యాదు చేయాలి. సీపీ గారి వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ గారి వాట్సాప్ నెంబర్ 8712685270 కు కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచి, నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి, చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని షీ టీమ్ కానిస్టేబుల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌట్ హై స్కూల్ హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, షీ టీమ్ కానిస్టేబుల్ కే. వంశీ కృష్ణ, ఎండీ. ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్ టైమ్ అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీలోని పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన సమావేశంలో అధ్యక్షుడు డాక్టర్ వై. రాంబాబు కోరారు. డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకులు సరియైన జీతాలు పొందలేక, అర్ధాకలితో కేవలం ఆరు నెలల జీతాలు మాత్రమే పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్, కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా పనిచేస్తున్నా, వారికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ వేతనాల విషయంలో మాత్రం విచక్షణ చూపుతున్నారని వాపోయారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీసీ ఆచార్య ప్రతాప్ రెడ్డిని, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంను కలిసి విన్నవించగా, వారి సమస్యలు పరిష్కరించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా, అధ్యాపకుల పదవీ విరమణ వయస్సు రెగ్యులర్, కాంట్రాక్ట్ అధ్యాపకులతో సమానంగా 65 సంవత్సరాల వరకు పొడిగింపు కొనసాగుతుందని హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. డాక్టర్ తిరునహరి శేషు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. పార్ట్ టైం అధ్యాపకులను కాంట్రాక్ట్ అధ్యాపకులుగా అప్‌గ్రేడ్ చేయడం అనేది సాధారణంగా జరిగే ప్రక్రియ అయినప్పటికీ, ప్రభుత్వం మరియు అధికారులు ఈ సమస్యను తమ ఆధీనంలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్త సమస్యగా చూపిస్తూ కన్వర్షన్ చేయకుండా ఆపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ డాక్టర్ నరేందర్ నాయక్, డాక్టర్ శ్రీధర్ బూర, డాక్టర్ నివాస్, డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి



**వరంగల్ వాయిస్, పాలకుర్తి :** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పాలకుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్‌ను సీపీ తనిఖీ చేశారు. స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు పోలీస్ అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. పోలీస్ కమిషనర్ మొదట పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్‌ను, ఆ తరువాత కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి, కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్‌కు సంబంధించిన పలు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సిబ్బందిని వారి శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ "ప్రజల్లో నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే... ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందన ఇవ్వడంతో పాటు, వారి ఫిర్యాదులు మర్యాదపూర్వకంగా ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ నర్సయ్య, పాలకుర్తి సీఐ జానకీరాం, ఎస్సై పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ హర్షణీయం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌ను రేపు యథావిధిగా విడుదల చేయడానికి అవకాశం లభించడంపై బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 9ను వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతి తరఫున దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో బుధవారం సుదీర్ఘ వాదనలు జరిగాయి. నామినేషన్స్ వేయకుండా స్టే ఇవ్వాలన్న పిటిషనర్ల అభ్యర్థనను కోర్టు నిరాకరించింది, తదుపరి విచారణను రేపు మధ్యాహ్నం 2:15 గంటలకు వాయిదా వేసింది. వెంకట్రాములు మాట్లాడుతూ... నామినేషన్లకు స్టే నిరాకరించడం బీసీ పోరాటాలకు శుభ పరిణామమని, గత కొన్ని రోజులుగా ఉత్కంఠగా ఎదురుచూస్తున్న బీసీలకు ఇది ఊరట లభించినట్లయిందని అన్నారు. బీసీ రిజర్వేషన్ కోసం కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, న్యాయవాదులకు ఆయన అభినందనలు తెలియజేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చకపోవడం మోడీ ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానమే ఇందుకు కారణమని ఆయన విమర్శించారు. బీసీలంతా ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

## డ్వాక్రా మహిళల ఖాతాల్లోకి నేరుగా రుణాల సొమ్ము

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు మరో శుభవార్త అందించింది. ఇకపై 'స్త్రీ నిధి' పథకం కింద దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లోనే రుణాల డబ్బులు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో నేరుగా జమ కానున్నాయి. ఈ నిర్ణయం ద్వారా రుణాలు మంజూరు చేయడంలో జాప్యాన్ని తగ్గించడమే కాకుండా, పారదర్శకత పెంచడానికి ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. డ్వాక్రా మహిళల బయోమెట్రిక్ ఆధారంగానే లోన్ మంజూరు కానుంది, దీని వల్ల రుణాల్లో అక్రమాలకు తావు లేకుండా పోతుంది. ఇదిలా ఉండగా, మహిళలు లోన్ వాయిదాలను సులభంగా చెల్లించేందుకు ప్రభుత్వం ఇప్పటికే 'కాప్స్ రికవరీ' యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ నూతన విధానం డ్వాక్రా మహిళలకు ఆర్థికంగా మరింత భరోసా ఇవ్వనుంది.

## వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఆదేశాల మేరకు డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ బుధవారం ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం, అశోక్ నగర్ లో నిర్వహిస్తున్న ఇమ్యునైజేషన్ సెషన్‌లను పర్యవేక్షించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ... బిడ్డలకు టీకాలు ఇప్పించడం వల్ల క్షయ, పోలియో, కామెర్లు, కంఠసర్పి, కోరింతదగ్గు, ధనుర్వాతం, మెదడువాపు, న్యుమోనియా, మీజిల్స్, రూబెల్లా వంటి అనేక తీవ్రమైన వ్యాధులు రాకుండా అరికట్టవచ్చని వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయస్సు వచ్చు వరకు వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి, బిడ్డలను వ్యాధుల బారిన పడకుండా కాపాడాలని తల్లిదండ్రులను కోరారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ అందించే టీకాల పట్టికలో ఉన్న ప్రతి వ్యాక్సిన్‌ను తమ పిల్లలకు తప్పనిసరిగా ఇప్పించాలని సూచించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో వచ్చే తీవ్రమైన నీళ్ల విరేచనాలు, జ్వరం వంటి వ్యాధులను అరికట్టాలంటే వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కలుషితం కాని ఆహారం, నీరు తీసుకోవాలని తెలిపారు. ఎవరికైనా వ్యాధి లక్షణాలు ఉంటే వెంటనే ఆశా కార్యకర్తలను/ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించి, వారి సలహా మేరకు ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు, చికిత్స తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, గర్భిణీ స్త్రీలు, పిల్లలు తగిన పౌష్టిక ఆహారం తీసుకొని రక్తహీనత లేకుండా జాగ్రత్త పడాలని, రక్తహీనత ఉన్నవారు పరీక్షలు చేయించుకుని సరైన చికిత్స పొందాలని అనిల్ కుమార్ కోరారు. అనంతరం, సెషన్ రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, ఆరోగ్య కార్యకర్తలు రమాదేవి, రమ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు భారతి, కౌశల్య, కవిత పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సిగ్గుండాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బెస్ట్ అవైలబుల్ స్కీమ్ (బీఏఎస్) స్కాలర్‌షిప్‌ల పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరై విద్యార్థులకు, తల్లిదండ్రులకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు రాష్ట్ర ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై తీవ్ర విమర్శలు చేశారు. "రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిగ్గుండాలి. బడుగు, బలహీన వర్గాల ఉత్తమ విద్యార్థులను ఇంత కఠినంగా ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం వెంటనే వీరి సమస్యలను పరిష్కరించాలి," అని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు అండగా ఉంటామని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పి, విద్యార్థి వర్గాల విశ్వాసాన్ని వమ్ము చేశారని విమర్శించారు. "విద్యాశాఖ మంత్రి లేని రాష్ట్ర ప్రభుత్వం, దిశా లేకుండా నడుస్తున్న ఓ గుడ్డి నౌకలా మారింది. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోంది," అని తీవ్రంగా ధ్వజమెత్తారు. విద్యార్థులు సమాజంలో మార్పుకు మూలస్తంభాలని, వారి సమస్యలను విస్మరించడం రాష్ట్ర అభివృద్ధిని వెనక్కి నెట్టే చర్య అని అన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని బీఏఎస్ స్కాలర్‌షిప్‌లను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో, బీజేపీ విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ముమ్మరం చేస్తుందని ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎంఎస్ఎఫ్, ఏబీఎస్ఎఫ్ తదితర ఐక్య విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు కలెక్టర్ డీఆర్‌ఓ విజయలక్ష్మికి వినతిపత్రాన్ని అందజేశారు. విద్యార్థి సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ కళాశాలల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 'బెస్ట్ అవైలబుల్' స్కీం నిధులు విడుదల చేయాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల్లో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సంబంధించిన నాలుగు సంవత్సరాల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టరేట్ ముందు రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలపడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఈ ధర్నాకు మద్దతు తెలిపిన స్వేరోస్ జిల్లా మాజీ అధ్యక్షుడు శనిగరపు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిషన్లు కల్పించిన ప్రభుత్వం, ఆయా పాఠశాలలకు గత నాలుగు సంవత్సరాల నుంచి బకాయిలు విడుదల చేయకుండా తల్లిదండ్రులను మోసగిస్తోందని విమర్శించారు. నిధులు విడుదల కాకపోవడంతో ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు విద్యార్థులను తరగతి గదుల్లోకి రానివ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ఇది విద్యార్థులను చదువుకు దూరం చేసే పరిస్థితిని తీసుకువచ్చేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు విడుదల చేసి విద్యార్థులను ఆదుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థి సంఘాల నేతృత్వంలో మంత్రుల ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం, జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో డీఆర్వో గణేష్‌ను కలిసి తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహేందర్, అనిల్, తిరుపతి, రాజేష్, వినయ్, నరేష్, సాంబయ్య, సమ్మయ్య, రాజు, రాజేందర్, సమ్మక్క, ప్రణీత, వాణి, నీరజ, శ్వేత, రజిని, ప్రభాకర్, వేణుగోపాల్ తదితర తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మాస్ జాతర నుంచి మరో పాట

**□ ఓలే ఓలే పాటపై విమర్శలను తిప్పికొట్టిన రవితేజ**

రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా కొత్త దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మాస్ జాతర'. అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో 'హుడియో హుడియో' పాటను విడుదల చేయనున్నారు. చిట్టి చిలకా.. చిన్న మొలకా..అంటూ సాగే లిరిక్స్‌ను దేవ్ రాయగా అబ్దుల్ వహాబ్, భీమ్స్ సిసిరోలియో ఆలపించారు. ఇటీవల ఇందులోని 'ఓలే ఓలే' లిరికల్ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ పాట లిరిక్స్‌లో అసభ్య పదాలు ఉన్నాయిని విమర్శలు వచ్చాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో రవితేజ, దర్శకుడు ఈ విమర్శలపై స్పందించారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ, వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలను పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టుకున్నట్లు అనిపిస్తుంది కానీ, వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారని దర్శకుడు భాను అన్నారు. విమర్శలు చేసేవారు కేవలం పాటలోని కొన్ని పదాలను మాత్రమే చూస్తున్నారు. తర్వాత వచ్చే సరదా సంభాషణలను చూడడం లేదు. సినిమా చూశాక ఈ పాట వెనక ఉన్న అసలు కథ మీకు అర్థమవుతుంది. ప్రేక్షకులకు అందరికీ ఈ పాట నచ్చుతుంది. అయినా ఇప్పుడు ఇంగ్లిష్‌లో కొన్ని పదాలు సాధారణం అయిపోయాయి. వాటిని తెలుగులో చెప్పినప్పుడే కొందరికి సమస్య వస్తుందని రవితేజ చెప్పారు. ఇక ఈ పాట సినిమాలో సన్నివేశానికి సరిగ్గా సరిపోతుందని శ్రీలీల అన్నారు.

# ఆ ఎఫెక్ట్ కోసం చాలా కష్టపడ్డాం





సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్

ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో ప్రేక్షకులను అలరిస్తున్న చిత్రం 'కాంతార: చాప్టర్ 1. రిషబ్‌శెట్టి స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ మూవీ కథ, కథనాలతోనే కాకుండా, విజువల్స్ పరంగానూ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా టైగర్ సీక్వెన్స్, యాక్షన్ సన్నివేశాలు, రథంపై యుద్ధం, సహజమైన అడవుల్లో తీర్చిదిద్దిన సన్నివేశాలు సినిమాకు ఫ్రెష్‌లుక్‌ను తీసుకొచ్చాయి. ఈ విజువల్ వండర్ వెనక రిషబ్‌శెట్టి విజన్‌తో పాటు, సినిమాటోగ్రాఫర్ అరవింద్ కశ్యప్ విజన్ కూడా ఉంది. తాజాగా ఈ సినిమా మేకింగ్ వెనక ఉన్న ఆసక్తికర విషయాలను అరవింద్ పంచుకున్నారు. కాంతార: చాప్టర్1' 95 శాతం చిత్రీకరణ కర్ణాటకలోని కుందాపురలోనే తీశాం. దాదాపు రెండేళ్ల పాటు చిత్రబృందం అంతా అక్కడే ఉంది. షూటింగ్ జరిగినన్ని రోజులు ఒత్తిడి, నిద్ర లేని రాత్రులు గడిపాం. కానీ, సవాళ్లు స్వీకరించినప్పుడే అసలైన ప్రతిభ బయటపడుతుంది. రోజూ నేను లైట్లతో ప్రయోగాలను చేసేవాడిని. దర్శకుడు అనుకున్నట్లు సీన్ వచ్చేవరకూ ఏ విషయంలోనూ అస్సలు వెనక్కి తగ్గేవాళ్లం కాదు. అటవీ ప్రాంతంలో సరైన లైటింగ్ ఎఫెక్ట్ రావడానికి ఒక్కోసారి వారాల సమయం పట్టేదన్నారు. ఈ మూవీలో ప్రేక్షకులను విశేషంగా అలరించింది టైగర్ సీక్వెన్స్. ముఖ్యంగా పిల్లాడి చుట్టూ పులి తిరుగుతుంటే తెరపై ఆ సన్నివేశాన్ని చూసే ప్రేక్షకుడి ఒళ్లు గగుర్పొడిచింది. 'పులికి సంబంధించిన అన్ని సన్నివేశాలను షూటింగ్ మొదలుపెట్టిన సంవత్సరంలోనే తీసేశాం. నిజంగా పులి నడుచుకుంటూ వస్తే, ఎక్కడెక్కడ నీడ పడుతుంది? బిడ్డ చుట్టూ ఉన్న ఆకులు, ఆ వాతావరణం ఎలా కనపడాలి? ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకొని, ఆ సీన్‌ను తీశాం. రిషబ్‌లో ఉత్సాహం అనంతం. అతడు నటిస్తుంటే, మొత్తం సెట్ దాన్ని ఫీలయ్యేది. ముఖ్యంగా గులిగా కనిపించే ఎమోషనల్ సీన్స్ ఒకట్రెండు టేక్స్‌లోనే ఓకే చేయాలి. లేకపోతే, అన్నిసార్లు ఆ స్థాయి భావోద్వేగాలు రావని అన్నారు. యువరాణి కనకవతి గుర్రంపై వచ్చే సన్నివేశం తెరకెక్కించడం మాకు కాస్త కష్టమనిపించింది. ఆ లొకేషన్ అడవిలో చాలా దూరం. కొత్తపుర నుంచి దాదాపు గంటన్నర పాటు ప్రయాణం చేయాల్సివచ్చేది. మరో అరగంట నడుచుకుంటూ వెళ్లాలి. ఆ తర్వాత 45 నిమిషాల పాటు ఒక కొండను ఎక్కి దిగాల్సి వచ్చేది. కేవలం మూడు నిమిషాల నిడివి గల సీన్‌కు నాలుగు రోజులు షూట్ చేశాం. ఇక వాతావరణం కూడా చాలాసార్లు ఇబ్బందిపెట్టేది. ఈ విషయంలో ప్రొడక్షన్ టీమ్‌కు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. వర్షం మొదలైన నిమిషాల్లోనే అంతా క్లియర్ చేసేవాళ్లు. ఒకసారి భారీ వర్షం కారణంగా మేము నిర్మించిన బ్రిడ్జ్ కూడా కొట్టుకుపోయింది. దీంతో వారం పాటు అడవిలోనే ఉండాల్సివచ్చింది. ఇలా మొత్తం 200 రోజులు షూటింగ్ చేశాం అని అరవింద్ కశ్యప్ చెప్పుకొచ్చారు.

## కాంతారా మూవీ అద్భుతంగా ఉంది

**కేంద్రమంత్రి కుమారస్వామి కితాబు**

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి ప్రశంసల జల్లు కురిపించారు. కాంతార చిత్రాన్ని తన సతీమణి అనిత కుమారస్వామితో కలిసి న్యూఢిల్లీలో వీక్షించిన కుమారస్వామి.. సినిమా చూసిన అనంతరం ఆయన తన సంతోషాన్ని ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఈ సందర్భంగా కాంతార: చాప్టర్ 1 చిత్రాన్ని అద్భుత కళాఖండంగా అభివర్ణించారు. కాంతార అనేది కన్నడ అస్థిత్వాన్ని గొప్పగా అద్భుతంగా ఆవిష్కరించిన వేడుక. ఇది మన సాంస్కృతిక సారాన్ని హృదయాన్ని హత్తుకునే విధంగా, అత్యంత వాస్తవికంగా చిత్రీకరించింది. ఈ సినిమా ఇంతటి విజయం సాధించినందుకు రిషబ్ శెట్టితో పాటు చిత్ర బృందానికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపాడు. 8వ శతాబ్దంలో కదంబుల రాజ్యం కాలంలో జరిగే ఈ కథలో 'కాంతార' గిరిజన తెగ వారి భూమిని ఈశ్వరుడి పూదోటను అక్కడి దైవిక రహస్యాలను కాపాడడం చుట్టూ తిరుగుతుంది. ఈ చిత్రంలో రిషబ్ శెట్టితో పాటు రుక్మిణి వసంత్, జయరామ్, గుల్షన్ దేవయ్య తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా అక్టోబర్ 2న థియేటర్లలో విడుదలై అన్ని భాషల్లో మంచి రెస్పాన్స్ అందుకుంటోంది.

# దీనివెనుకున్న కారణాలు చాలా శక్తివంతమైనవి

లోక సినిమాతో రూటు మార్చేసింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ హిట్‌గా నిలువడమే కాదు.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. అత్యధిక గ్రాస్ సాధించిన సౌతిండియన్ ఫీ మేల్ సెంట్రిక్ మూవీగా నిలిచింది. మాలీవుడ్ లో గత రికార్డులు బీట్ చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. కళ్యాణి ప్రియదర్శన్ మళ్లీ గ్లామరస్ అవతార్‌లోకి మారిపోయింది. ఎవరూ ఊహించని విధంగా సూపర్ గ్లామర్ రోల్‌లో దర్శనిమిచ్చింది కళ్యాణి ప్రియదర్శన్. ఈ భామ కమర్షియల్ సినిమా హీరోయిన్‌గా ట్రాన్స్‌ఫార్మేషన్ అయిన తీరుకు షాక్ అవుతున్న ఫాలోవర్లు, నెటిజన్లు.. ఈ సాంగ్‌లో వేసిన స్టెప్పులకు ఫిదా అవుతున్నారు.గ్లామరస్ పాత్ర గురించి కళ్యాణి ప్రియదర్శన్ మాట్లాడుతూ.. ఓ యాక్టర్‌గా నేను ఇదివరకెన్నడూ చేయని పాత్రలను చేయాలని నాకు నేను చాలెంజింగ్‌గా తీసుకుంటా. ఈ పాటలో అలాంటి కొన్ని మూమెంట్స్ ఉన్నాయి. నా డైరెక్టర్ భువనేశ్ ఈ విషయం గురించి నాకు చెప్పినప్పుడు.. అతడు కథకు చాలా ముఖ్యమైన అందమైన కమర్షియల్ మ్యూజికల్ పీస్‌ను అద్భుతంగా ఎలా తీశాడోనని అనిపించింది. దీనివెనుకున్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఏదైనా కొత్తగా చేయాలని.. చాలా బాగా కష్టపడటం జరిగింది. మీరంతా ఈ పాటను ఇష్టపడతారని ఆశిస్తున్నానని చెప్పుకొచ్చింది.



# కలిసి పనిచేద్దాం

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
- ట్రాఫిక్ నియంత్రణపై పోలీస్, మున్సిపల్ శాఖల నిర్ణయం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. రెండు శాఖలు కలసి పనిచేస్తేనే నగరంలో ట్రాఫిక్ సాఫీగా సాగి రోడ్డు ప్రమాదాలను తగ్గించగలం అని పేర్కొన్నారు. వరంగల్ ట్రై సిటీ పరిధిలో రోజు రోజుకి వాహనాల సంఖ్య పెరిగి పోతువుండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ఆధ్వర్యంలో ట్రాఫిక్, మున్సిపల్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగరంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రోడ్ల ఆక్రమణలు, ప్రధాన రోడ్ల మార్గంలో ప్రమాదకంగా మారిన గుంతల మరమ్మత్తులు, వడ్డేపల్లి, కాళోజి సెంటర్, తెలంగాణ జంక్షన్, మడికొండ చౌరస్తా మరో రెండు ప్రాంతాల్లో నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, ప్రదాన రహదారులపై వ్యాపార సైన్ బోర్డుల తొలగింపుతో పాటు వ్యాపార సముదాయాల్లోని సెల్లార్లలో వాహనాలు మాత్రమే పార్కింగ్ చేసే విధంగా తగు చర్యలు తీసుకొవాడంపై చర్చించారు. ముఖ్యంగా ప్రధాన రోడ్డు మార్గంలోని డివైడర్ల ఎత్తును పెంచాలని, అలాగే రోడ్లపై వినియోగంలో లేని కరెంటు, టెలిఫోన్ స్తంభాల తొలగించడం, వర్షా కాలంలో వరద నీరు రోడ్లపై నిలిచి వాహన రాక పోకలకు ఇబ్బందులు కలిగే ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా పోయేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ట్రాఫిక్ అధికారుల సూచనలపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్, మున్సిపల్ అధికారులు కలసి పని చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకై గుంతలు పడిన ప్రాంతాలతో పాటు డివైడర్ల ఎత్తున పెంపు ప్రాంతాలకు సంబంధించి పూర్తి వివరాలు ట్రాఫిక్ అధికారులు అందజేయాలని, ముఖ్యంగా ట్రై సిటీలో పార్కింగ్ స్థలాల గుర్తించేందుకు పోలీస్, మున్సిపల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పార్కింగ్ కు అనువైన ప్రాంతాలను గుర్తించాలన్నారు. రోడ్లపై ఆక్రమణల తొలగింపుపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయ, ఇన్స్ స్పెక్టర్లు సీతా రెడ్డి, వెంకన్న, సుజాతతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# బాణాసంచా విక్రయ కేంద్రాలకు అనుమతి తప్పనిసరి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**వరంగల్ వాయిస్, క్రైం :** తాత్కాలిక బాణాసంచా విక్రయాలతో పాటు బాణాసంచా నిల్వ చేసుకొనేందుకు పోలీసుల అనుమతులు తప్పనిసరని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆసక్తి కలిగిన వ్యక్తులు, సంస్థలు అనుమతులకోసం దరఖాస్తు చేసుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు ఫారంతో తప్పనిసరిగా అగ్నిమాపక విభాగం అధికారులు జారీచేసిన ఎన్ఓసీ, ప్రైవేట్ స్థలాల్లో ఏర్పాటు చేస్తున్నట్లైతే స్థల యజమాని అనుమతి పత్రం, ప్రభుత్వ స్థలాల్లో అయితే సంబందిత ప్రభుత్వ అధికారుల అనుమతి పత్రం, ఇంటి పక్కన నివసిస్తున్న వారి అనుమతి, పక్క భవన బ్లూ ప్రింట్ తో దరఖాస్తు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇందుకు గాను స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, ఆదాలట్ శాఖలో రూ.800 ప్రభుత్వ ఖజానాకు జామచేసినట్లుగా బ్యాంక్ చాలన్ జత చేయాల్సి ఉంటుందని వెల్లడించారు.పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 16వ తేదీలోపు సంబంధిత జోన్లకు చెందిన డీసీపీ స్థాయి అధికారులకు అందజేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులు బాణాసంచా దుకాణాలకు అనుమతులు జారీ చేస్తారన్నారు.

# విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి



- కలెక్టర్ సత్య శారద
- జిల్లా స్థాయి పాఠశాల క్రీడల ప్రారంభం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పిలుపునిచ్చారు. 69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమం వరంగల్ ఓ సిటీ స్టేడియంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ముఖ్య అతిథిగా హాజరై, క్రీడలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనశక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని సత్యవాణి, జీసీడీఓ ఫ్లారెన్స్, డీసీఈబీ కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి సోనబోయిన సారంగపాణి, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పాక శ్రీనివాస్, అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జలగం రఘువీర్, కోశాధికారి వెంకటేశం, రిటైర్డ్ పీఈటీ చెన్నబోయిన రామదాసు, పీజీహెచ్ఎం రాజుబోయిన భిక్షపతి, హనుమకొండ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి కుమార్, అండర్ 19 ఎస్ జీఎఫ్ సెక్రెటరీ నరేడ్ల శ్రీధర్, వరంగల్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

### ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి..

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను, జనరల్ అబ్జార్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షించారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పక్కగా జరగాలని, భద్రతాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ ఉమారాణి ఎంపీడీవోలు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

### భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే ఆర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి నర్సంపేట ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్లోని 6 మండలాల తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు ? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి? ఎంత మందికి నోటీసులు ఇచ్చారు? క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా..? లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షలో ఆర్డీఓ ఉమారాణి, తహాశీల్దార్లు రవిచంద్ర రెడ్డి, రాజేశ్వరరావు, రాజ్ కుమార్, అబిడ్ అలీ, రమేష్, కృష్ణా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో సమిసిన పంచాయితీ

- పీసీసీ చీఫ్ నివాసంలో ఇద్దరు మంత్రుల భేటీ
- అడ్లూరికి క్షమాపణలు చెప్పిన మంత్రి పొన్నం
- కలిసి పనిచేయాలని ఇద్దరికీ మహేశ్ గౌడ్ సూచన

**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో ఇటీవల ఏర్పడిన అంతర్గత విభేదాలు సర్దుబాటు అయ్యాయి. తెలంగాణ మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య చెలరేగిన వివాదానికి తెరపడింది. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చొరవ తీసుకుని ఇరు నేతలకు సర్దిచెప్పడంతో సమస్య పరిష్కారమైంది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నివాసంలో ఈ మంత్రులిద్దరూ భేటీ అయ్యారు. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ నివాసంలో ఇరువురు మంత్రుల మధ్య సయోధ్య కుదిరింది. బుధవారం ఉదయం పీసీసీ చీఫ్ నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో అడ్లూరికి పొన్నం క్షమాపణలు చెప్పారు. దీంతో ఇరువురి మధ్య వివాదం ముగిసింది. దీనిపై పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. మంత్రి పొన్నం ప్రభాకర్ చేశారన్న వ్యాఖ్యల పట్ల మరో మంత్రి లక్ష్మణ్ నొచ్చుకోవడంతో యావత్ సమాజం కొంత బాధపడిందన్నారు. మంత్రుల మధ్య జరిగిన సంఘటన కుటుంబ సమస్యగా వెల్లడించారు. జరిగిన సంఘటన పట్ల చింతిస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కష్టపడి పైకొచ్చిన నేతలని తెలిపారు. ఈ సమస్య ఇంతటితో సమసిపోవాలని యావత్ మాదిగ సామాజిక వర్గానికి పీసీసీ చీఫ్ విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహాయంతో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ మూడు చట్టాలు తీసుకొచ్చామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. పొన్నం క్షమాపణ కోరడంతో ఈ సమస్య ఇంతటితో సమసిపోయిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. పొన్నం ప్రభాకర్‌ను గౌరవిస్తా.. కానీ ఆయన వాఖ్యల పట్ల మాదిగ జాతి బాధపడిరద న్నారు. అట్టడుగు సామాజిక వర్గాలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. జెండా మోసిన తనకు మంత్రిగా అవకాశం ఇచ్చారని... పార్టీ లైన్ దాటే వ్యక్తిని కానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం చేశారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com